# ఉరవకొండ-తుంకూరు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలి

### -గిరిజన ఐక్య సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మూడ్ కేశవనాయక్

ఉరవకొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న గిరిజన ఐక్య సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మూడ్ కేశవనాయక్

ఉరవకొండ-తుంకూరు రైల్వే లైన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని గిరిజన ఐక్య సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మూడ్ కేశవనాయక్ కోరారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. గుంతకల్లు నుండి ఉరవకొండ మీదుగా తుంకూరుకు బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్నారు. ఉరవకొండ, కళ్యాణదుర్గం, మడకశిర, కర్నాటకలోని మధుగిరి, పావుగడ మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని 1933లో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదన సర్వే ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్నాటకలోని కొన్ని వందల గ్రామాలకు ప్రయోజనం చేకూరే ఈ ప్రాజెక్టును ఇప్పటికైనా చేపట్టాలనా న్నరు. రైల్వే లైన్ కోసం 2019 అక్టోబర్ 24న తాను ఉరవకొండ నుండి గుంతకల్లుకు పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. ఇదివరకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రైల్వే మంత్రితోపాటు, ఇతర కేంద్ర మంత్రులు పలువురికి విన్నవించడం జరిగిందని వివరించారు. ఉరవకొండ-తుంకూరు రైల్వే లైన్ కోసం త్వరలో నియోజకవర్గంలో సంతకాల సేకరణ చేపడుతామన్నారు. రైల్వే లైన్ కోసం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు చంగల సురేష్, సుగాలి గోపాల్ నాయక్, ఆదెప్ప తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి బీబీ జైనబ్బీ అమ్మవారి ఉరుసు ఉత్సవాలు

### -నేటి సాయంత్రం మొదలు కానున్న గంధం ఊరేగింపు
### -విద్యుత్ దీప కాంతులతో విరాజిల్లుతున్న జైనబ్బీ దర్గా
### -ఆకట్టుకొంటున్న ఎల్ఈడీ విద్యుత్ దీపాల స్వాగత తోరణాలు

ఉరవకొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త



విద్యుత్ దీప కాంతులతో విరాజిల్లుతున్న బీబీ జైనబ్బీ అమ్మవారి దర్గా

విందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్న ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ పాక్ దామన్ హజ్రత్ నయ్యదున్నిసా బీబీ జైనబ్బీ రహంతుల్లా అలైహివారి దర్గా ఉరుసు ఉత్సవాలు బుధవారం (నేటి) నుండి ప్రారంభం కానున్నాయి. ఇందుకు కోసం దర్గాను రంగు రంగుల ఎల్ఈడీ విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. స్థానిక ప్రైవేటు బస్టాండ్ మొదలు దర్గా వరకు ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల స్వాగత తోరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నేడు 'గంధం' వేడుకలు జరుగనున్నాయి. రాత్రి కీ॥శే॥అల్లపరెడ్డి ఇంటి నుండి గంధం ఊరేగింపు బయలుదేరి కీ॥శే॥టి.హుసేన్‌పీరా ఇంటివద్ద చేప దేవుడి గుడి నుండి పట్టణ వీధుల గుండా దర్గా చేరనుంది. 21న గురువారం 'ఉరుసు' కార్యక్రమం జరుగనుండగా పామిడి బాషసాబ్ అంగడి నుండి షంషేరు శుభ్రపరిచి రాయదుర్గం బుడెన్‌సాబ్ ఇంటి నుండి రాత్రి 12 గంటలకు షంషేరు పురవీధుల గుండా దర్గాకు చేరుతుంది. 22న తేదిన శుక్రవారం జియారత్ సందర్భంగా స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయం నుండి అమ్మవారికి సమర్పించేందుకుగాను చాదర్ ఊరేగింపు, రాత్రి జియారత్ ముగింపు జరుగనుంది. ఉరుసు, జియారత్ రోజుల్లో రాత్రి దర్గా ఆవరణంలో గొప్ప ఖవ్వాలి పోటీలు జరుగుతాయని ఆ రెండు రోజుల్లో మధ్యాన్నం, రాత్రి అన్నదాన కార్యక్రమం ఉంటుందని దర్గా కమిటీ తెలిపింది.

# పెన్నహోబిళంలో భక్తులను హడలెత్తిస్తున్న కోతులు..!

### -పూలు, పండ్లు కనిపిస్తే చాలు భక్తులపై దాడి చేస్తున్న కోతులు
### -కోతుల మల మూత్రాలతో అపరిశుభ్రంగా ఆలయ పరిసరాలు

ఉరవకొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త



లక్ష్మినరసింహస్వామి ప్రధానాలయం ఐరల్ గ్రిల్‌వద్ద కోతులు

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో కోతులు భక్తులు, పర్యాటకులు విసిగెత్తిస్తున్నాయి. భక్తులు, పర్యాటకులు పెన్నహోబిళంలో అడుగు పెట్టినప్పటి నుండి మొదలయ్యే కోతుల బెడద వారు తిరిగి వెళ్లిపోయేంతవరకు కొనసాగుతోంది. లక్ష్మినరసింహస్వామిను దర్శించుకోవడానికి కొండపైకి ఎక్కుతున్న సమయంలోనే భక్తుల చేతుల్లోని సంచులు, హ్యాండ్ బ్యాగులు, ఇతరత్రా వస్తువులను లాక్కొనడానికి దాడికి తెగబడటం, ఆడవాళ్ల జడలోని పూలను లాక్కొని తినడానికి వారిపై ఒక్కసారిగా దాడికి దిగుతుండటంతో పెన్నహోబిళంకు రావడానికి భక్తులు, పర్యాటకులు భయపడే పరిస్థితులు నెలకొంటున్నాయి. కోతులను దాటుకొని ఆలయంలోకి వెళ్లి స్వామివారికి దర్శించుకొని బయటకువచ్చి స్వామివారికి టెంకాయకొట్టి కొబ్బరిచిప్పలు, ప్రసాదం కొనగోలు చేసుకున్న వెంటనే మరోకమారు కోతులు భక్తులపై దాడులకు దిగి వాటిని లాక్కెళుతుంటాయి. అంతే కాకుండా ఆలయ మెట్లు, ప్రధాన ఆలయ పరిసరాలు, గోపురాలు, ప్రధాన ద్వారాల్లో మందలు మందలుగా కూర్చొని అక్కడే మలమూత్ర విసర్జన చేస్తుండటంతో అపరిశుభ్రత అధికమవుతోంది. పెన్నహోబిళం పుణ్యక్షేత్రంతోపాటు పర్యాటక క్షేత్రం కూడా కావడంతో ఇక్కడి ప్రకృతి అందాలు, నీటి ప్రవాహాలవద్ద సరదాగా గడపడానికి వారాంతాల్లో పర్యాటకులు అధిక వస్తుంటారు. అయితే వన భోజనాలు చేయడానికి తమ వెంట తెచ్చుకున్న ఆహార పదార్థాలను కోతులు దాడి చేసి ఎత్తుకెళ్లడం, పిక్‌నిక్‌లను భంగం కలిగించడం పరిపాటిగా మారుతుండటంతో పర్యాటకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆలయ అధికారులు కోతుల బెడద నుండి భక్తులు, పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొనకుండా తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది.

# ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో డిఎస్‌పికి సన్మానం

గుంతకల్లు, ఆగస్టు 19 ప్రభాతవార్త



డిఎస్‌పిని సన్మానిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న డిఎస్‌పి శ్రీనివాస్‌ను ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కో కన్వీనర్ భీమలింగ మాట్లాడుతూ భవిష్యత్తులో డిఎస్‌పి మరెన్నో అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందు, ఆటో రమేష్, మస్తాన్, కిరణ్, రామంజి, నల్లారెడ్డి పాల్గొన్నారు.

# కేకే హట్టిలో శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు

అమరాపురం ఆగస్టు 19 ప్రభాతవార్త



శ్రీకృష్ణ జయంతి ఉత్సవాల దృశ్యం

మండల పరిధిలోని రంగాపురం కేకే హట్టి గ్రామంలో శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలను శ్రీకృష్ణ యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. గోపూజ కార్యక్రమాలు మరియు ప్రతి ఇంటి నుండి మహిళలు హారతి ఉత్సవాలను శ్రీకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించారు .యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని ట్రాక్టర్తో ప్రతిష్టాపన చేసి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం విశేష పూజా కార్యక్రమాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగాపురం కేకే హట్టి యాదవ సంఘం సభ్యులు భక్తులు వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు.

# వక్కలిగకార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన అమరాపురం నాయకులు

అమరాపురం ఆగస్టు 19 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ నూతన చైర్మన్ గా ఎంపికైన లక్ష్మీనారాయణను మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీనివాస్ మూర్తిల సమక్షంలో ఘనంగా సన్మానం చేశారు. అమరాపురం వక్కలిగ సేవా సమితి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మడకశిర నియోజకవర్గానికి కార్పొరేషన్ పదవి తీసుకొచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్సీలకు కూడా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల క్లస్టర్ కన్వీనర్లు నవీన్ కుమార్, కృష్ణమూర్తి, టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, సీనియర్ నాయకుడు మారుతి ప్రసాద్, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, దయానంద్, టిడిపి కన్వీనర్ బిఎస్ నాగరాజు, సప్లయర్స్ రఘు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని మండల నాయకులు లక్ష్మీనారాయణను అభినందించారు. పార్టీకి కష్టపడిన నాయకులకు కచ్చితంగా తగిన గుర్తింపు ఉంటుందని దీనికి నిదర్శనం లక్ష్మీ నారాయణ గణేష్ వంటి వారిని మండల నాయకులు పేర్కొన్నారు

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి చేతికొచ్చిన పంటలు నాశనం అవుతున్నాయి.

శెట్టూరు ఆగస్టు 19. ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా గత నాలుగైదు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి చేతికొచ్చిన పంటలు వర్షానికి వేరుశనగ పంట తడిసి మొలకలు వస్తున్నాయి ఒక వేరుశనగ పంటయే కాదు మొక్కజొన్న టమోటో దానిమ్మ పంటలు సైతం వర్షానికి పాడైపోతున్నాయి లక్ష్మపల్లి గ్రామానికి చెందిన తలారి సోమనాథ్ 15 ఎకరాల్లో వేరుశనగ పంటను సాగు చేయడం జరిగింది దాదాపు పది లక్షలు పెట్టుబడితో ఈ పంటను సాగు చేయడం జరిగింది తీరా పంట చేతికొచ్చే సమయానికి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పంట అంతా మొత్తం తడిసి వేరుశనగనుండి మొలకలు బయటికి వస్తున్నాయి కనీసం నూర్పిడి చేసేందుకు కూడా వీలు లేకుండా కురుస్తున్నవర్షంతో పంట నూర్పుడి చేసేందుకు వీలు లేకుండా పోయింది పశు గ్రామం కూడా పాడైపోయిందని రైతు తెలిపాడు తనకు ప్రభుత్వం నుండి సహాయం చేయవలసిందిగా రైతు ప్రభాతవార్తతో తెలియజేశారు

# వైభవంగా వాసవి మాత సహస్రనామ పూజలు





ప్రత్యేక అలంకరణలో వాసవి మాత దృశ్యం,అమ్మవారి ఊరేగింపు దృశ్యం

అమరాపురం ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు శ్రావణ మాసంలో మంగళవారం శ్రీ వాసవి మాతకు సహస్రనామ పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా తెల్లవారుజామునే అమ్మవారి మూల విగ్రహానికి అభిషేకం, సుప్రభాత సేవ, విశేష అలంకరణ అనంతరం విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాన్ని విచ్చేసిన భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోమాత పూజ మరియు ఉత్సవమాత తో కలిసి తిరువీధి ఉత్సవాలు శ్రీ వాసవి కళ్యాణమండపం వరకు వెళ్లి ఆర్యవైశ్య సంఘం వారిచే విశేష పూజలను నిర్వహించారు. పురవీధుల గుండా వాసవి చిత్రం వరకు అమ్మవారి ఉత్సవ మూర్తిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష పూజా కార్యక్రమాలను మీ వెంకటసుబ్బయ్య మరియు కుమారుడు రామ్ నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు ఉపకారం బండ్లపల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరణ చేసి 108 పిండి పదార్థాల నైవేద్య ప్రసాదాన్ని నిర్వహించారు.

# డిగ్రీ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభించాలి

### - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా

గుంతకల్లు, ఆగస్టు 19 ప్రభాతవార్త

డిగ్రీ విద్యార్థులకు అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకీ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 3 నెలలు కావస్తున్నా ఇంతవరకు అడ్మిషన్లు ప్రారంభం కాలేదన్నారు. ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు వెంటనే అడ్మిషన్లు ప్రారంభించాలని కోరారు. అలాగే అధిక వర్షాల నేపథ్యంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించాలన్నారు. అనంతరం ఆర్డీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషోర్, సమీర్, సాయి, చందు, మురళి పాల్గొన్నారు.



ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

# మహిళా సంఘాల పనితీరును పరిశీలించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి

గుడిబండ ఆగస్టు 19 ప్రభాతవార్త



వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాల పనితీరును కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి అనిల్ కుమార్,రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణవాకాటి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మహిళా సంఘ సభ్యుల అభివృద్ధి,వారు ఎంచుకున్న వ్యాపారం,మార్కెటింగ్,తదితర అంశాలపై ఆరాతీసి ఉత్పత్తులను పరిశీలించారు.అలాగే రైతు సంఘం సభ్యులు చేస్తున్న వ్యవసాయ ఉత్పత్తులు, వ్యాపార లావాదేవీలు, లాభనష్టాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం వారు మాట్లాడుతూ మన డబ్బులు మన లెక్కలు యాప్ ను మహిళలు,రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ యాప్ నందు ప్రతి సభ్యులు తమ ఆర్థికలావాదేవీల వివరాలను తెలుసుకోవచ్చని సంఘ సభ్యుల ఆర్థిక లావాదేవీలు ఈ యాప్‌వల్ల పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు చేపట్టిన కార్యక్ర మాలను వస్తున్న ఆదాయాలపై సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కరికెర గ్రామంలో ఏర్పాటుచేసిన జీవనోపాదుల సేవా కేంద్రాన్ని సందర్శించి ఈ కేంద్రంలో అందించే సేవలను వ్యవసాయ, అనుబంధ శాఖ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే మారుమూల ప్రాంతాల్లోని మహిళలు,రైతులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈకార్యక్రమంలో సెర్ప్ అడిషనల్‌సీఈఓ శ్రీరాములు నాయుడు, ఉన్నతి డైరెక్టర్ శివశంకర్,స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్,పిడిలు నరసయ్య,శైలజ,ఏరియా కోఆర్డినేటర్ నాగరాజు, ఎపిఎం తిప్పన్న,ఎఫ్పిఓ సిసి దేవరాజు జడ్బిఎన్ఎఫ్ సిబ్బంది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# టిటిసి లోయర్ గ్రేడ్ థియరీ పరీక్షలు.

కొత్తచెరువు ఆగస్టు 19 ప్రభాత వార్త.

ఆగస్టు 2025 లో జరగనున్న రెగ్యులర్ మరియు ఒకసారి ఫెయిల్ అయిన (ప్రవేట్) అభ్యర్థులకు నిర్వహించే టిటిసి లోయర్ గ్రేడ్ థియరీ పరీక్షలు ఈనెల 24 తేదీ న అనంతపురం జిల్లాలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 ;30 గంటలు వరకు పరీక్ష నిర్వహించ పడుతుందని జి. కృష్ణప్ప ఓ ప్రకటనలో తెలిపారు సంబంధిత హాల్ టికెట్లు అధికారిక వెబ్సైట్ లో ఇప్పటికే ఉంచడం జరిగింది అర్హులైన అభ్యర్థులు ధ్రువీకరణ కోసం తమకు సంబంధించిన ప్రభుత్వం జారీ చేసిన ఏదో ఒక ఐడెంటి కార్డు తీసుకువెళ్లాలని డీఈవో తెలిపారు

# ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం ప్రతి ఒక్కరైతు ఉపయోగించుకోండి - ఏవో శేఖర్ నాయక్

తాడిమర్రి ఆగస్టు 19 (ప్రభాతవార్త)



రైతులతో మాట్లాడుతున్న ఏవో శేఖర్ నాయక్

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంటలకు బీమా వర్తించేందుకు ఈ నెలాఖరులోగా సంబంధిత బ్యాంకు ల్లో ప్రీమియం చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని నిడిగల్లు గ్రామంలో రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిగుబడి ఆధారంగా కంది పంటకు 102/ఆముదం 105/మొక్కజొన్న 165/రాగి 100/వరి 200/ ప్రకారం ప్రీమియం చెల్లించాలని తెలిపారు. సంబంధిత బ్యాంకుల్లో నెఫ్ట్ ద్వారా ప్రీమియం చెల్లించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు రుక్మిణి, విజయ వైష్ణవి, నాగమణి తో పాటు రైతులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పునరుద్ధరించాలని వికలాంగుల నిరసన



మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న వికలాంగులు

గుంతకల్లు, ఆగస్టు 19 ప్రభాతవార్త

తొలగించిన తమ పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు వికలాంగులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల పోరాట సమితి నాయకులు లింగమూర్తి మాట్లాడుతూ వెరిఫికేషన్ పేరుతో అర్హులైన వికలాంగుల పెన్షన్లను తొలగించడం దారుణమన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే వికలాంగులు పెన్షన్లు కోల్పోయారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి రీవెరిఫికేషన్ చేసి వికలాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తాము కేవలం పెన్షన్ల మీదనే ఆధారపడి జీవిస్తున్నామని అధికారులు తమ కడుపు కొట్టొద్దని కుమారి అనే వికలాంగురాలు బోరున విలపించారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు విజయ్, పవన్, బాష, ఖాజా, దేవిక, తదితరులు పాల్గొన్నారు.

# యోగాలో గుత్తి విద్యార్థికి గోల్డ్ మెడల్




విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త

యోగ అసోసియేషన్ ఆఫ్ అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసనా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025లో గుత్తికి చెందిన ఆర్కె యువ కేంద్రం విద్యార్థి వరుణ్‌తేజ్ బంగారు పతకం సాధించి ప్రథమ స్థానం నిలిచాడు. సబ్ జూనియర్ విభాగంలో తన ప్రతిభ పాటవాలను ప్రదర్శించి, రాష్ట్రస్థాయికి జిల్లా తరఫున ఎంపికయ్యాడు. సెప్టెంబర్ 6,7 తేదీల్లో ద్వారకా తిరుమలలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఇతడు జిల్లా తరుపున ప్రాతినిథ్యం వహించనున్నాడు. ఇతడిని కోచ్ రామకృష్ణ, సార్జెంట్ కృష్ణ అభినందించారు.

# ర్యాగింగ్, డ్రగ్స్ వంటి విష వలయంలో పడకండి

### మహిళల భద్రతకే పెద్దపీట - జిల్లా ఎస్పీ వి.రత్న

శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 19, ప్రభాతవార్త ప్రతినిధి:



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వి.రత్న

విద్యార్థులు కళాశాలల్లో ర్యాగింగ్, డ్రగ్స్ అనే విష వలయంలో పడకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న సూచించారు. బీడుపల్లి సమీపంలో ఉన్న సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం డ్రగ్స్, ర్యాగింగ్, మాదకద్రవ్యాల నిరోధక, డిజిటల్ అరెస్ట్, శక్తి యాప్, సైబర్ మోసాలు, లైంగిక వేధింపుల నుండి రక్షించుకోవడం వంటి వాటిపై



కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థినులతో జిల్లా ఎస్పీ వి.రత్న

ఇంజనీరింగ్ విద్యార్థిని, విద్యా ర్థులకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.రత్న ముఖ్య అతిథి గా హాజర య్యారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థి దశలో స్నేహం ఎంతో గొప్పదని, కళాశాలలో ఎన్నో విషయాలు నేర్చుకోగలుగుతామన్నారు. 14 నుంచి 18 సంవత్సరాల వయసు ఎంతో ముఖ్యమైనదని ఆ దశలో విద్యార్థులు చెడు మార్గాల వైపు వెళితే జీవితం చిన్నభిన్నం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శక్తి యాప్ మహిళలకు బాలికలకు రక్షణ ఇచ్చే ఒక అస్త్రమని ప్రతి ఒక్కరూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం శక్తి యాప్ అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఆపద సమయంలో చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ఓపెన్ చేసి అందులోని (ఎస్ ఓ ఎస్) ఆప్షన్ పై నొక్కితే వెంటనే 10 సెకండ్ల నిడివిగల వీడియో ఆడియో ఆటోమేటిక్ గా రికార్డు అవుతుందని వెంటనే ఘటన స్థలం లొకేషన్ తో సహా పోలీస్ కంట్రోల్ రూమ్ సమాచారం చేరడంతో నిమిషాల వ్యవధిలోనే పోలీసు వారు ఘటనా స్థలానికి వచ్చి రక్షిస్తారన్నారు. 24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. శక్తి వాట్సాప్ 7993485111 , డయల్ 100, డయల్ 112 , చైల్డ్ మ్యారెజెస్ 1098, సైబర్ క్రైమ్ 1930 లపై అవగాహన చేస్తున్నామన్నారు.డ్రగ్స్ వాడకం విక్రయం లేదా రవాణా చేయడం చట్ట విరుద్ధమని దీనివల్ల కఠినమైన శిక్షలు ,జైలు శిక్షలు తప్పవని తెలిపారు. ఎవరైనా ఈవ్ టీజింగ్ పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈవ్ టీజింగ్ కు పాల్పడిన ఆకతాయిలకు కౌన్సిలింగ్ తో పాటు కేసులు నమోదు చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికపై దృష్టి సారించాలన్నారు. చదువుకున్న విద్యార్థినులు, మహిళలు ట్రాప్ అవుతున్నారన్నారు. అప్రత్తంగా ఉంటూ సమాజానికి అవగాహన కల్పించాలన్నారు. కళాశాలలో, హాస్టల్లో ప్రతిచోట సీసీకెమెరాలు వినియోగించాలని యాజమాన్యంకు సూచించారు. సైబర్ క్రైమ్, ఫేక్ యాప్స్, ఫేక్ కాల్స్ వంటి వాటిపై అందరికీ అవగాహన కల్పిస్తున్నామన్నారు. అంతేగాక కళాశాలలో, పాఠశాలలలో వారియర్స్ ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థినులు అడిగిన సందేహాలను జిల్లా ఎస్పీ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు, కళాశాల చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఆదినారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ హేమచంద్ర రెడ్డి ,సీఐ నోడల్ అధికారి గోపీనాథ్ రెడ్డి, సైబర్ క్రైమ్ సీఐ మోహన్, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు ,ఈగల్ ఇంచార్జ్ శ్రీధర్, ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, డైరెక్టర్ అశోక్ రెడ్డి, శక్తి టీం, పోలీసు సిబ్బంది, కళాశాల మహిళా విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, ఆగష్టు 19 , ప్రభాతవార్త



శ్రీకృష్ణ విగ్రహాన్ని పల్లకి మీద ఊరేగిస్తున్న భక్తులు

కళ్యాణదుర్గం పట్టణంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక కళ్యాణదుర్గం కమిటీ ఆధ్వర్యంలో 4 వ రోజు శ్రీకృష్ణ భగవానుడి విగ్రహాన్ని పల్లికి మీద పురవీధుల గుండా భక్తులు వైభవంగా ఊరేగించారు. ఊరేగింపు కార్యక్రమం కోటవీధి, గాంధీ సర్కిల్, టీ సర్కిల్ మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీమా సొమ్ము రైతులు ఖాతాలకు జమ చేయాలి

డి.హిరెహాళ్ ఆగస్టు 19 ప్రభాతవార్త

బీమా సొమ్ము అన్నదాతల ఖాతాలకు తక్షణం జమచేసి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఓబులాపురం సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు కోరి మల్లికార్జున రాష్ట్రప్రభుత్వంకు విజ్ఞప్తిచేశారు. మంగళవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ రైతులు బీమా సొమ్ముకోసం ఎదురుచూస్తున్నారని రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమంకోసం ఆలోచించేవారని భీమా సొమ్ముతో రైతులకు ఊరటనందించాలని ఆయనతెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రబీలో బోరుబావులకింద సాగుచేసిన పత్తిపంట, ముంగారులో వర్షాధారంగా సాగుచేసిన పత్తి పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని దీంతో రైతులు ప్రధాన వాణిజ్యపంట చేతికందక పూర్తిగానష్టాల్లో ఊరుకుపోయారని ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గుత్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త



వ్యక్తి మృతి చెందిన దృశ్యం

మండలంలోని జక్కలచెరువు గ్రామానికి కర్ణాటక రాష్ట్రం నుండి వలస వచ్చిన ఉప్పర సురేష్ అనే వ్యక్తి ఆత్మహత్యా యత్నా నికి పాల్పడి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా చండూరు తాలూకా దారోజి గ్రామానికి చెందిన ఇతను వలస వచ్చాడు. అనారోగ్య కారణంగా ఈ నెల 17న ఆత్మహత్యాయత్నా నికి పాల్పడ్డాడు. తదుపరి చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించగా అతడు మృతి చెందాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పంట నష్టం జాబితా పారదర్శకంగా తయారు చేయండి

**-మోపిడి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో బి.రామకృష్ణుడు**

ఉరవకొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త


మోపిడి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం దృశ్యం

అధిక వర్షాలకు ఎక్కడైనా పంటలకు నష్టం జరిగి ఉంటే క్షేత్రస్థాయికి వెళ్లి నష్టం జరిగిన పంటలను పరిశీలించి పారదర్శకంగా జాబితాలను తయారు చేయాలని మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు రైతు సేవా కేంద్రం సిబ్బంది సూచించారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో బి.రామకృష్ణుడు రైతులతో ముఖాముఖి నిర్వహించి సందేహాలను నివృత్తిచేసి పలు అంశాలపై అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం, బీమాలో వచ్చే సమస్యలు గూర్చి అవగాహన కల్పించారు. రైతులు సాగు చేసిన పంటలను తప్పక నమోదు చేయించుకోవాలని సూచించారు. ఖరీఫ్ పంట కాలంలో సాగు చేసిన వేరుశెనగ పంటలో జింక్, ఐరన్ లోపాలను గుర్తించడం జరిగిందని రైతులు జింక్ సల్ఫేట్, ఐరన్ సల్ఫేట్‌ను పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు జరిగిన పంట నష్టానికి పరిహారం అందించి ఆదుకోవాలి

**-పంటల పరిశీలనలో రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం**

ఉరవకొండ, ఆగస్టు 19 ప్రభాతవార్త


అధిక వర్షాలకు నష్టం జరిగిన కంది పంటను పరిశీలిస్తున్న రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు

ఎడ్లకుంట రోజులకుపైగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జరిగిన పంటనష్టానికి ప్రభుత్వం రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎన్. మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం ప్రాంతీయ అధ్యక్షులు రేణుమాకులపల్లి సురేష్, కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేష్ కోరారు. ఉరవకొండ శివార్లలో గడేహోతూరు గ్రామానికి వెళ్లే రహదారి పక్కనగల అధిక వర్షాలకు నీట మునిగి కుళ్లిపోయిన కంది పంటను మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధిక వర్షాలకు ఖరీఫ్ పంట కాలంలో సాగు చేసిన వేరుశెనగ, కంది తదితర పంటలకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా వెంటనే పంటనష్టం అంచనా వేయించి పరిహారం, ఇన్సూరెన్స్‌ను అందించాలని కోరారు. అదే క్రమంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుంకన్న, హొన్నూరుస్వామి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా వెటర్నరీ ఆసుపత్రి

**- బిక్కుబిక్కుమంటూ సిబ్బంది విధులు**

అగళి, ఆగస్టు 19 ప్రభాతవార్త


కూలడానికి సిద్దంగా ఉన్న వెటర్నరీ ఆసుపత్రి

మండల పరిధి లోని మధూడి వెటర్నరీ ఆసుపత్రి భవనం కూలడానికి సిద్దంగా ఉంది, ఆనువత్రిలోవల, బయట పెచ్చులూడి పోయాయి. గోడలు పాతబడ్డాయి, అక్కడ విధులు నిర్వర్తించే సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఇక వర్షం వస్తే గోడలంతా కారి నీటి మయం అవుతోంది. మందులు నీళ్లపాలు అవుతున్నాయి. వైద్యంకోసం వచ్చే రైతులు సైతం ఆసుపత్రిలోకి వెళ్లడానికి భయపడుతున్నారు. అది పురాతన మైన భవనంకావున ఎప్పుడు కూలుతుందోనని భయంగాఉందని సిబ్బంది అంటున్నారు. సంబంధితఅధికారులు చొరవతీసుకుని సత్వరమేభవనాన్ని మరమ్మత్తు చేయడం కాదు, కొత్త ఆసుపత్రిని నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

## ఎంక్వైరీ పేరిట నా పెన్షన్‌ను తొలగించారు

**నా రెండు కాళ్లు తొలగించారు.. నేను అభాగ్యురాలిని**

అగళి, ఆగస్టు 19 ప్రభాతవార్త


కాళ్లు పనిచేయని దృశ్యం

మండల పరిధి లోని రామాపురం గ్రామానికి చెందిన మాదిగ వడ్నాగమ్మ కు గత 15 ఏళ్లుగా దివ్యాంగ పెన్షన్ వస్తోంది. ఆమెకు 70శాతం వైకల్యం ఉన్నట్లు అప్పటి డాక్టర్లు సదరం సర్టిఫికెట్ అందజేశారు. ఆ వైకల్యం శాతం బట్టి నెలనెలా పెన్షన్ వస్తోంది. రెండు కాళ్లు సరిగా పనిచేయక చచ్చుబడ్డాయి. ప్రభుత్వం అందించే పెన్షన్ ద్వారానే జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఎంక్వైరీ పేరిట ఇటీవలే ఆ పెన్షన్ తీసివేయడంతో అయ్యోపాపం అంటూ నా పెన్షన్ తీసేశారంటూ ఎంపిడిఓ కార్యాలయానికి ఒక అర్జీ పెట్టుకుని వచ్చింది. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ఈ అభాగ్యురాలికి పెన్షన్ పునరుద్దరించాల్సి ఉంది.

## పశుదాణా పంపిణీ

బత్తలపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త


పశువుల దాణాను పంపిణీ చేస్తున్న పశు వైద్యాధికారులు

మండలంలోని పాడి రైతులకు 50 శాతం సబ్సిడీతో ప్రభుత్వం పశువుల దాణాను పంపిణీ చేస్తోందని బత్తలపల్లి ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, పశు వైద్యాధికారి గుర్నాథరెడ్డిలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పశు సంవర్ధక శాఖ ద్వారా రూ. 1110ల విలువ గలది 50 శాతం రాయితీతో రూ. 555 లకు 50 కేజీల పశు దానా బ్యాగు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మంగళవారం అప్పరాచెరువు స్టాక్ పాయింట్ నుండి ముందుగా చెల్లించిన మండలంలోని 200 మంది డి. చెర్లోపల్లి పరిధిలోని పాడి రైతులకు రెండు బ్యాగుల చొప్పున పంపిణీ చేశారు. 75 శాతం ప్రభుత్వ రాయితీతో గడ్డి పెంపకం కొరకు పశుగ్రాస విత్తనాలు సైతం అందుబాటులో ఉన్నాయని ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, మండల పశువైద్యాధికారి డాక్టర్ గురునాథరెడ్డిలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని పాడే రైతులు సద్వినియం చేసుకోవాలని వారు కోరారు.

## శివరం కె.గొల్లహట్టిలో హారతి ఉత్సవాలు

అమరాపురం ఆగస్టు 19 ప్రభాతవార్త


హారతి ఉత్సవాలు దృశ్యం

మండల పరిధి లోని శివరం కే గొల్ల హట్టి గ్రామంలో శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలను శ్రీకృష్ణ యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు..గోపూజ కార్యక్రమాలు మరియు ప్రతి ఇంటి నుండి మహిళలు హారతి ఉత్సవాలను శ్రీకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించారు .యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని ట్రాక్టర్తో ప్రతిష్టాపన చేసి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం విశేష పూజా కార్యక్రమాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివరం కె గొల్లహట్టి యాదవ సంఘం సభ్యులు భక్తులు వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు.

## 22న మంత్రాలయంలో అంతరాష్ట్ర కన్నడ సాహిత్య సదస్సు

అమరాపురం ఆగస్టు 19 ప్రభాతవార్త


ఆంధ్రప్రదేశ్ గడినాడు కన్నడ రాష్ట్ర అధ్యక్షుడు

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక గోవా మహారాష్ట్ర మరియు చిక్క మంగళూరు జిల్లా ఘటకాలతో ఈ నెల 22న కన్నడ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మంత్రాలయంలో ప్రథమ అంతర్ రాష్ట్ర కన్నడ సాహిత్య సదస్సును ఏర్పాటు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ గడినాడు కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు అంజన్ కుమార్ తెలిపారు. అమరాపురం మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంతరాష్ట్ర సదస్సును శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు ఆధ్వర్యంలో నిర్వహించబడునని సదస్సుకు అధ్యక్షులుగా కన్నడ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నాడోజ మహేష్ జకోశి అయోధ్య రామ శిల్పి అరుణ్ యోగిరాజ్, ప్రఖ్యాత సాహిత్యకారుడు ప్రత్యూష కుమార్ లు పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి గడినాడు కన్నడ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు అంజన్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గుడిగుంటి విట్టల్ ,మహారాష్ట్ర అధ్యక్షుడు సోమశేఖర్ జమ శెట్టి, గోవా అధ్యక్షుడు సిద్దన్నమేటి ,కర్ణాటక చిక్కమంగుళూరు జిల్లా అధ్యక్షుడు సూరి శ్రీనివాసులు ఈ సదస్సులో పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడినాడు కన్నడ ఆంధ్ర ప్రాంతంలో అభివృద్ధి మరియు ఇతర చర్చ గోష్టి కార్యక్రమాలను నిర్వహించబడునని కావున ఆంధ్ర గడినాడు ఘటకంలో ఉన్న కవులు సాహిత్యకారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంజన్ కుమార్ కోరారు.

## తొలగించిన వికలాంగుల పెన్షన్లను పునరుద్ధరించండి

**సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో**


నాలుగు రోడ్ల కూడలిలో రాస్తారోకో చేస్తున్న సిపిఐ నాయకులు

బత్తలపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండలంలో తొలగించిన వికలాంగుల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. మంగళవారం బత్తలపల్లి మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో నరసింహా నాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల అన్ని రకాల వికలాంగులవి 512 పెన్షన్లు తొలగించారన్నారు. పెన్షన్లలో వికలాంగులు,చెవుడు, ముక్కు,గొంతు, పీహెచ్, అన్ని అర్హత కలిగిన వారి పెన్షన్లు కూడా తొలగించారని, వాటిపైన సిపిఐ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, దళిత హక్కుల పోరాట సమితి ఎస్ రామకృష్ణ, వ్యవసాయ సంఘం మండల అధ్యక్షుడు బత్తల నాగభూషణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు గోగుల సన్న పెద్దన్న,సాకే ఓబులేసు, సిపిఐ మండల రైతు సంఘం అధ్యక్షుడు ఎస్ సత్యప్ప, సిపిఐ కార్యవర్గ సభ్యులు రమీజా, సత్యమయ్య, కేశవరెడ్డి, రామదాసు, పూజారి రామాంజనేయులు, గంగాధర్, ఎస్ ఓసూరప్ప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్ కొరకు సెప్టెంబర్ 15 తేదీ లోపు దరఖాస్తు చేసుకోండి..

కొత్తచెరువు ఆగస్టు 19. ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏపీఓ ఎస్ఎస్) 202526 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ తరగతులలో అడ్మిషన్ పొందడానికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం జూన్ 12వ తేదీన నోటిఫికేషన్ విడుదల కాగా , దరఖాస్తు గడువు సెప్టెంబరు 15వ తేదీ వరకు 200 రూపాయలు అపరాధ రుసుము తో గడువు పొడిగించడం జరిగిందని ఓపన్ స్కూల్ కోఆర్డినేటర్ లాజర్ ఓ ప్రకటనలో తెలిపారు పదో తరగతిలో అడ్మిషన్ పొందుటకు 14 సంవత్సరాలు పూర్తి నిండి ఉండాలి, ఇంటర్మీడియట్ అడ్మిషన్ పొందుటకు పదవ తరగతి పాసై 15 సంవత్సరాలు నిండి ఉన్నవారు అర్హులు . ఆసక్తి ఉన్న అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

## ఉత్తమ అవార్డు గ్రహీత బోయ కృష్ణవేణికి ఘన సత్కారం


అవార్డు గ్రహీత కృష్ణవేణిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

కొత్తచెరువు ఆగస్టు 19 ప్రభాతవార్త

కొత్తచెరువు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బోయ కృష్ణవేణి తమ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు ప్రభుత్వం గుర్తించి 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ,జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ,జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ,ఆర్డీవో సువర్ణ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది మంగళవారం హెచ్ఎం గోపాల్ పాఠశాల సిబ్బందితో కలిసి అవార్డు గ్రహీత బి కృష్ణవేణి కి పూలమాలలు వేసి దుశ్యాలవాలు తో ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తమ తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రచారం విస్తృతం చేయాలి..

**కూటమి పార్టీలన్నీ సమన్వయంతో ముందుకెళ్లాలి...**

**పార్టీలో కష్టపడి పనిచేసేవారికి సముచిత గౌరవం, పదవులు...**

**పార్టీ నేతలు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు దిశానిర్దేశం...**

మడకశిర టౌన్ ఆగస్టు 19 ప్రభాతవార్త.


టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారాన్ని మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని పార్టీ నాయకులు, కార్యకర్తలకు టీటీడీ పాలకమండలి సభ్యులు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ: కేంద్రంలో ప్రధానమంత్రివర్యులు నరేంద్రమోడీ , ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రాభివృద్ధి కోసం సమన్వయంతో ముందుకు దూసుకెళుతున్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో 30ఏళ్లు వెనక్కి పోయిన రాష్ట్రాభివృద్ధిని తిరిగి పట్టాలెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రివర్గం, అధికారులు అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో ప్రజలకు కూటమి ప్రభుత్వం వల్ల జరుగుతున్న మంచిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పే బాధ్యతను గ్రామాలు, పట్టణాల్లో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పేదప్రజలకు ప్రభుత్వం చేసే మంచిని వక్రీకరించి ప్రజలను అబద్దాలతో తప్పుదారి పట్టించే సైకో జగన్మోహన్ రెడ్డి అతని సైకో ముఠాల కుట్రలను ధీటుగా ఎదుర్కొని కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేసే కూటమి ప్రభుత్వంపై జగన్మోహన్ రెడ్డి విషన్ని చిమ్మడమే పనిగా పెట్టుకున్నాడని అన్నారు. ప్రజలకు జరుగుతున్న మంచి జగన్మోహన్ రెడ్డికి చెడుగా కనిపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు అబద్దాలు చెప్పి నమ్మించాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. వీటిని కూటమి పార్టీ నాయకులు ధీటుగా తిప్పికొట్టాలి. పార్టీలో కష్టపడి పనిచేసేవారికి అడగకుండానే పార్టీ అధిష్టానం తగిన గుర్తింపు, పదవులు దక్కుతున్నాయి. కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ ముందుకెళుతోంది. ఈ క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసమూర్తి, ఐదు మండలాల కన్వీనర్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**డిడిఓ జనార్దన్‌రావు**

తాడిమర్రి ఆగస్టు 19 (ప్రభాతవార్త)


చెత్తతో వర్మి కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డి డి ఓ జనార్ధన్ రావు

మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమయా పాలనతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజలతో మమేకమవ్వాలని డిడిఓ జనార్దన్ రావు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సచివాలయం1 2, తోపాటు కునుకుంట్ల సచివాలయాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయాల నిర్వహణ మరియు సిబ్బంది నిర్వహించాల్సిన విధులపై దిశా నిర్దేశం చేసి రికార్డులను పరిశీలించారు. అలాగే కునుకుంట్ల గ్రామంలో నిర్వహిస్తున్న స్వామిత్వ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకట రంగారావు, డిప్యూటీ ఎంపీడీవో విజయ్ శేఖర్ నాయుడు తోపాటు పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

## విద్యార్థులకు మెరుగైన భోజనం, వసతి అందించాలి...

**హాస్టల్ వార్డెన్లకు ఎమ్మెల్యే రాజు ఆదేశం..**

మడకశిర టౌన్ ఆగస్టు 19 ప్రభాతవార్త.


హాస్టల్ వార్డెన్‌లతో సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు మెరుగైన భోజనం, వసతి అందించాలని సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లకు ఎమ్మెల్యే ఎం.ఎన్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో హాస్టల్ వార్డెన్లతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. హాస్టళ్లలో విద్యార్థినీ, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతులు, ఇతర సదుపాయాలపై ఎమ్మెల్యే కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ :విద్యార్థులు ఎవరూ భోజనం బాగోలేదని, నాణ్యతగా లేదని, వసతులు బాగోలేదని చెప్పే పరిస్థితులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా విద్యార్థుల సంరక్షణ విషయంలో హాస్టల్ వార్డెన్లు ప్రత్యేక చర్యలు, చొరవ తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించి చదువులో వారిని మరింత ప్రోత్సహించాలని తెలిపారు. పేదవారి బిడ్డలు సంక్షేమ హాస్టళ్లలో బాగా చదివి ఉన్నత స్థానాలకు వెళ్లేందుకు హాస్టల్ వార్డెన్లు కీలకపాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసమూర్తి , హాస్టల్ వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత..!

ధర్మవరం రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త


చెక్కులు అందిస్తున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఆరోగ్యశ్రీ వర్తించక ప్రైవేటుఆసుపత్రుల్లో చికిత్సలు పొందినవారికి సీఎంఆర్ఎఫ్ సాయం కింద 12మందికి రూ.10.36 లక్షలు మంజూరైన చెక్కులను తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీచేయడం జరిగిందని తెలిపారు.పేదల ఆరోగ్యానికి ఈ ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుందని.. పరిటాల శ్రీరామ్ అన్నారు. విద్య, వైద్యం కోసం ఎంతో ఖర్చు వెచ్చిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్, గ్రామ సర్పంచికి ఐసిడిఎస్ డైరెక్టర్ అభినందనల వెల్లువ

**సర్పంచ్ మోనాలిసా కు ఐసిడిఎస్ డైరెక్టర్ నుండి ప్రశంసా పత్రం**

వజ్రకరూర్ ఆగస్టు 19 ప్రభాతవార్త


సర్పంచ్ మోనాలిసాను సన్మానించి,ప్రశంస పత్రం అందజేస్తున్న ఎంపీడీవో దామోదర్ రెడ్డి


ఐసిడిఎస్ డైరెక్టర్ పంపిన ప్రశంసా పత్రం

క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సర్పంచ్ సంవాద్ యాప్ నందు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ పోటీలలో జాతీయ స్థాయి గుర్తింపును పొందడం పట్ల అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.ఐ.ఏ.ఎస్, వజ్రకరూరు సర్పంచ్ ఎం.మోనాలిసాకు రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సూర్య కుమారి, ఐఏఎస్ అభినందనలు తెలుపుతూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ ప్రశంస పత్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఎంపీడీవో దామోదర్ రెడ్డి వజ్రకరూరు గ్రామ సర్పంచ్ ను సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.సర్పంచ్ మాట్లాడుతూ నిత్యం స్థానిక పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల తనిఖీ, ఇమ్యునైజేషన్ కార్యక్రమాల్లో పాల్గొనడం, ఇంటిగ్రేటెడ్, ఎస్సి బాలికల హాస్టల్స్, మోడల్ స్కూల్ హాస్టల్ ని తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు.క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సర్పంచ్ సంవాద్ యాప్ ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ అనే థీమ్‌పై జులై మాసానికి సంబంధించి 1:30 నిమిషాల నిడివి గల వీడియో ద్వారా తాము పాల్గొన్న కార్యక్రమాల వివరాలు జులై 31వ తేదీలోపు అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి జూలై మాసానికి సంబంధించి జాతీయస్థాయి పురస్కారానికి ఎంపికైనట్లు ఫోన్ రావడం జరిగిందన్నారు. 35 వేల రూపాయల బహుమతిగా అందించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరియు జిల్లా యంత్రాంగం ఇచ్చిన సూచనలతో తాను అన్ని రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సూర్య కుమారి, ఐఏఎస్ హృదయపూర్వక అభినందలు తెలిపుతూ జిల్లా కలెక్టర్ ను,వజ్రకరూరు సర్పంచ్ ను అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ లేఖ పంపించారు. అందులో అనంతపురం జిల్లాలో బాలలకు అనుకూలమైన పాలన దిశగా పంచాయతీని మార్గనిర్దేశం చేయడంలో మరియు మద్దతు ఇవ్వడంలో జిల్లా యంత్రాంగం యొక్క ప్రభావవంతమైన నాయకత్వాన్ని ఈ విజయం ప్రతిబింబిస్తుందని రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మద్దతుతో అనంతపురం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు G.O.Ms.No.1 (బాలల సంక్షేమం మరియు రక్షణ కమిటీలు) మరియు G.O.Ms.No.31 39 (బాల్య వివాహాల నివారణ) వంటి కీలకమైన బాలల రక్షణ చట్టాలను అమలు చేస్తున్నాయని, ఇది రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ కృషిని కొనియాడారు.అనంతపురం జిల్లాను ఆదర్శవంతమైన బాలల, బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలనే దార్శనికతకు అనుగుణంగా, బాలల స్నేహపూర్వక కార్యకలాపాలను అమలు చేయడానికి గ్రామాలు మరియు మునిసిపాలిటీలకు మార్గనిర్దేశం చేయడంలో మరియు వాటిని బాలల, బాల్య వివాహ రహిత గ్రామాలుగా ప్రకటించడానికి కృషి చేయడంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ చురుకైన పాత్ర పోషించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ పేర్కొన్నారు.

## నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలి

వజ్రకరూరు ఆగస్టు 19 ప్రభాతవార్త


విద్యార్థులకు భోజనాన్ని వడ్డిస్తున్న ఎంఈఓ 2 తిమ్మప్ప

విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయులు నాగేష్ విరూపాక్షి లను ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని వెంకటం పల్లి, వెంకటం పల్లి చిన్న గ్రామాలలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు శుచి,శుభ్రతలను పాటించాలని మధ్యాహ్న భోజనం నిర్వాహకురాలను హెచ్చరించారు. విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. పాఠశాల ఆవరణ కలియ తిరిగి పరిసరాలను గమనించి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు అనుమతి తీసుకోవాలి

రామగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ సుధాకర్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి దరఖాస్తులో వివరాలన్నీ అందజేయాలన్నారు. ప్రభుత్వం కొత్తగా అందించిన సిమ్‌కార్డును నెంబర్ 9392918228 నెంబర్‌కు వాట్సాప్‌లో వివరాలు అందించాలన్నారు. వాట్సాప్ ద్వారా వివరాలు పోలీసులకు అందించాలన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల దృష్ట్యా ఎవరి మనోభావాలకు భంగం కలగకుండా వినాయక చవితి పండుగను నిర్వహించుకోవడానికి అందరూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జాబ్ మేళా కు విశేష స్పందన..!

ధర్మవరం రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త


జాబ్ మేళాలోఎంపికైన అభ్యర్థులు ఆఫర్ లెటర్స్ తీసుకుంటున్న దృశ్యం

పట్టణంలో రేగాటి పల్లి రోడ్డు వివేకానంద డిగ్రీ కళాశాల యందు రెండు రోజులు పాటు జరిగిన జాబ్‌మేళా కు విశేష స్పందన వచ్చినట్లు కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ మాట్లాడుతూ హైదరాబాదు నిర్మాణ్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని జాబ్ మేళా నందు దాదాపు 250 మందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 7కంపెనీలు పాల్గొనగా 48మంది అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని,30మందిఅభ్యర్థులు రౌండ్‌కొరకు ఎంపిక అయ్యారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు1.98 లక్షల నుండి 2.6 లక్షల వార్షిక వేతనంఅందుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ చిన్నప్పరెడ్డి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉద్యోగఅవకాశాలు దక్కించుకున్న ప్రతిఒక్క అభ్యర్థికి అభినందనలు తెలుపుతూ ఎన్నికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, ప్లేస్మెంట్ సెల్ ఆఫీసర్‌శ్రీనివాస్, అకడమిక్ ఇన్చార్జికృష్ణయ్య, అధ్యాపకబృందం విద్యార్థులు పాల్గొన్నారు.

07ATP18_07ATP18.qxd 19-08-2025 PM 10:39 Page 1



## శ్రావణి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

- నిర్లక్ష్యంగా వ్యవహరించిన పట్టణ సీఐ, ఇతర అధికారులపై చర్యలు తీసుకోవాలి
- మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్ కి ఫిర్యాదు చేస్తాం..
- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**కళ్యాణదుర్గం ఆగస్టు 19 ప్రభాతవార్త :**

కళ్యాణదుర్గం పట్టణంలో ఈనెల 14న గర్భిణీ మహిళ శ్రావణి ఆత్మహత్య ఘటనపై జిల్లా ఎస్పీ జగదీష్ సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఐ డిమాండ్ చేసింది. మంగళవారం సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు మీడియాతో మాట్లాడారు. ఈనెల 14న శ్రావణి చనిపోయే ముందు వాయిస్ రికార్డు చేస్తూ పోలీసు అధికారుల నిర్లక్ష్యం వల్లనే తాను చనిపోతున్నట్లు వెల్లడించిందని గుర్తు చేశారు. కేసును పోలీస్ అధికారులు తప్పదోవ పట్టించడం వల్లనే నేను మరణిస్తున్నానని నాకు న్యాయం జరగక పోయినా నా బిడ్డకి న్యాయం చేయండని కన్నీళ్ళతో విజ్ఞప్తి చేసి సూసైడ్ చేసుకుందన్నారు. ఇంత జరిగినా జిల్లా ఎస్పీ విచారణ చేయాకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పట్టణ సీఐ యువరాజు, ఇతర అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రావణి పలు దఫాలుగా భర్త, అత్త, మామల వేధింపులపై పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని సకాలంలో చర్యలు తీసుకుని ఉంటే శ్రావణి బతికి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రావణి ఆత్మహత్య ఘటన పై సాక్షాధారాలతో జాతీయ మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర మహిళా కమిషన్ , జాతీయ మహిళా కమిషన్ కి ఫిర్యాదు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలపై తీవ్రమైనటువంటి దారుణాలు చోటుచేసుకుంటు న్నాయనీ, దీనిని అరికట్టాల్సి ఉందన్నారు. శ్రావణి కుటుంబానికి రూ.2 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారని, అటువంటి ఆలోచన విరమించి ఆ కుటుంబానికి తగిన న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి శ్రావణి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం చెల్లించి బిడ్డకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శెట్టూరు మండల కార్యదర్శి తిమ్మరాయుడు, సహాయ కార్యదర్శి ధనుంజయ, పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్ కళ్యాణదుర్గం రూరల్ మండలం సహాయ కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన సామకోటి



పల్లా శ్రీనివాస్ యాదవ్‌తో సామకోటి ఆదినారాయణ

**పుట్టపర్తి రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ ని సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి దుశ్యాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన సంవత్సర కాలంలోనే చెప్పిన సంక్షేమ పథకాలు తూచా తప్పకుండా అమలు చేసిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కష్టపడి పని చేయాలని, భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందని తెలియజేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం టిడిపి అని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే కూటమి ప్రభుత్వం ఉండాలని తెలిపారు.

## ఎయిడ్స్ నియంత్రణ పై అవగాహన



ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ ఎస్ ఎం ఎం ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల నందు ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ జిల్లా సూపర్‌వైజర్ జి.వి. రమణ మురళి ఐ ఈ సి క్యాంపెనింగ్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గురించి, సుఖ వ్యాధులు చికిత్స గురించి కండోమ్ యొక్క ఉపయోగము హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,తిళిగి మందులు, ఏపీ ఎస్ఎసిఎస్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం ఎస్ ధర్మవరం ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున విద్యార్థులు పాల్గొన్నారు.

## భామర్రిమాకులపల్లిలో ఉపాధి హామీ పనుల పరిశీల న



ఉపాధి పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న డ్వామా పిడీ సలీం

**కంబదూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త**

కంబదూరులోని మర్రిమాకులపల్లి, ఓబగానపల్లి గ్రామాల్లో మంగళవారం డ్వామా పీడీ సలీం బాషా ఉపాధి హామీ పథకం లో భాగంగా చేపట్టిన బ్లాక్ ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. శ్రామికులు బిల్లులు, హార్టికల్చర్ బిల్లులు సకాలంలో పడేలా చూడాలని లబ్ధిదారులు పీడీ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన ఆయన రాష్ట్ర స్థాయి అధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపీడీవో సూర్యనారాయణ, ఏపీఓ శ్రీదేవి, ఈసీ ఉస్మాన్, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, రైతులు, శ్రామికులు, తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించని సర్వసభ్య సమావేశం ఎందుకు ..!

- అర్హులైన వికలాంగుల పెన్షన్ల ను పునరుద్ధరించండి



మాట్లాడుతున్న డాక్టర్ అశ్వర్థ నారాయణ దృశ్యం

**కొత్తచెరువు ఆగస్టు 19 ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించని మండల సర్వసభ్య సమావేశం ఎందుకని మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు అధికారుల ను నిలదీశారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో వైస్ ఎంపీపీలు సరళ, గంగరాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.

కేసాపురం సర్పంచ్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావలసి ఉండగా కొందరు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కాకపోవడంతో ప్రశ్నలకు సమాధానం చెప్పేవారు లేరన్నారు. గ్రామపంచాయతీలో నిధులు లేనందున పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటే ఇబ్బందులు పడుతున్నామన్నారు. తక్షణమే నిధులు ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. ఎంపీటీసీల జీతాలు ఇవ్వాలని కోరారు.

కేశపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వికలాంగుల పింఛన్లు మండల వ్యాప్తంగా అధికంగా తొలగించారని. అర్హులైన వారికి తిరిగి పించని ఇవ్వాలని కోరారు. వైద్యాధికారి అశోక్ నారాయణ మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్లు తనిఖీలు నిర్వహించి వికలాంగత్వం లేని వారి సర్టిఫికెట్లు రద్దు కావడంతో పింఛన్లను తొలగించడం జరిగింది అన్నారు. అర్హులైన వికలాంగులు ఉంటే తిరిగి దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. ఇంచార్జ్ ఎంపీడీవో ఆంజనేయులు మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పారిశుద్ధ్య పనులు ఎప్పటికి అప్పుడు నిర్వహించాలన్నారు. విచారణ నిర్వహించి అర్హులైన వారికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంఈఓ సోమశేఖర్ నాయుడు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 42 పాఠశాలలు ఉన్నాయని ఇందులో, 2,427 మంది విద్యార్థులు చదువుతున్నారని వారికి సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర కిట్స్ విద్యార్థులను కూడా అందజేశామన్నారు. మెను ప్రాకారమే మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు గైరహాజరయ్యారు అలాంటి వారి పైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరార.

ు ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఓబులేసు, నాగరాజు, విద్యుత్ ఏఈ వెంకటేష్ నాయక్, వ్యవసాయ అధికారి సతీష్ బాబు, ఏపీఎం నారాయణమ్మ ,సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## తోడుగా నీడనయ్యారు.. కృతజ్ఞతగా ఉంటా..

- చేసిన సాయానికి కృతజ్ఞతగా.. దేవాంగం శీను సన్మానం..... టిడిపి కార్యాలయంలో...
- కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్, నరేష్, ఉత్తమ రెడ్డి, నిడిమామిడప్ప లకు సత్కారం.



పార్టీ నాయకులను సన్మానిస్తున్న డైరెక్టర్

**గోరంట్ల ఆగస్టు 19 ప్రభాతవార్త**



మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ను సన్మానించిన దృశ్యం

గోరంట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా తన ఎన్నికకు సహకరించిన గోరంట్ల మండల నాయకులను నూతనంగా డైరెక్టర్ గా ఎన్నికైన దేవంగం శ్రీనివాసులు చేసిన సాయానికి కృతజ్ఞతగా ఆ నాయకులను మంగళవారం ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ నరేష్, ఉత్తమ రెడ్డి, నిడిమామిడప్ప లను దివంగం శ్రీనివాసులు పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఎంతో నమ్మకంతో మీరు మాకు ఈ పదవి రావడానికి సహకరిస్తూ మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకెళ్లి మంత్రి ఆమోదం మేరకు పదవిని అప్పగించారని మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని దేవంగం శ్రీనివాసులు మండల నాయకులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రవీంద్ర నాయక్, కురుబ మల్లికార్జున, కురువ మహేంద్ర, మామిడికాయల హరిప్రసాద్, గంగంపల్లి సుబహాన్, క్లస్టర్ ఇంచార్జ్ గౌని వారిపల్లి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుగా ఇచ్చిన డబ్బులు అడిగినందుకు బెదిరిస్తున్నారంటూ కేసు నమోదు

**ధర్మవరం,ఆగస్టు19(ప్రభాతవార్త)**

అప్పుగా ఇచ్చిన డబ్బులను తిరిగి ఇవ్వమని అనిలుమార్ను అడిగినందుకు చంపుతానంటూ బెదిరింపులకు దిగుతున్నారని ఆలకుంట సంతోష్, నారాయణలు పిర్యాదు చేసినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు..

పట్టణంలోని తారకరామాపురంకు చెందిన ఆలకుంట సంతోష్ ట్రాక్టర్ డ్రైవన్గా పనిచేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుం టున్నాడు. అయితే మారుతీనగర్కు చెందిన అనిల్ కుమార్ ఆలకుంట సంతోష్ నారాయణల వద్ద సిమెంట్ వ్యాపారం చేస్తే లాబాలు వస్తాయని నమ్మించి అగ్రిమె ంట్ ద్వారా రూ.5.30లక్ష, రూ.220లక్ష నగదు వారిద్దరి వద్ద నుంచి రూ.7.50లక్ష వ్యాపార నిమిత్తం అప్పుగా తీసుకున్నాడు. ఆ తరువాత అనిల్ కుమార్ వ్యాపారం గురించి ఎలాంటి సమాచారం చెప్పలేదు. సంతోష్, నారాయణలు అనిల్ కుమార్ వద్దకు వెళ్లి సిమెంట్ షాపే పెడతానని డబ్బులు తీసుకుని వెళ్తావు కది ఏమెందని అడగా లైసెన్స్ కోసం దరఖాసు చేశాను అని చె 6నెలలు గడిచినా అనిల్ కుమార్ వ్యాపారం గురించి ఎలాంటి ఖిసమాచారంఖి చెప్పలేదు. సంతోష్ నారాయణలు అనిల్ కుమార్ వద్దకు వెళ్లి సిమెంట్ షాపే పెడతానని డబ్బులు తీసుకుని వెళ్లావు కదా ఏమైందని అడగ్గా లైసెన్స్ కోసం దరఖాస్తు చేశాను అని చెప్పాడు.సంతోష్, నారాయణలకు అనుమానం వచ్చి అనిల్ కుమార్ పై అతని గురించి ఆరాతీయగా చాలా మందితో అప్పులు చేసి దివాలా చేసినట్టు తెలిసింది. అప్పటి నుంచి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని సంతోష్, నారాయణలు అనిల్ కుమార్ పై ఒత్తిడి తెచ్చారు. మీ డబ్బులు మీకు తిరిగి ఇస్తానని చెప్పి అనిల్ కుమార్ తప్పించుకుని తిరుగుతున్నాడు. చివరికి మంగళవారం అనిల్ కుమార్ ఇంటికీ వెళ్లి సంతోష్, నారాయణలు ఇవ్వాల్సి న డబ్బులుఅడిగితే మీకు ఏం బాకీ ఉన్నాను మా ఇంటివద్దకు వచ్చి డబ్బులు అడుగుతారా మీ అంతు చూస్తానంటూ బెదిరించారు. దీంతో సంతోష్, నారాయణలు పిర్యాదు చేయగా వారి పిర్యాదు మేరకు అనిల్కుమార్పై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

## ఆసుపత్రి వద్ద పేదలకు, ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం

- నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు నిర్మల మురళి



నిత్య సురభి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,ఆగస్ట్ 19 ప్రభాతవార్త**

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, అలాగే అంబేద్కర్ భవన్ వెనకవైపు ఉన్న గురు సదన్ ఆశ్రమం నందు విద్యార్థులకు ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీమతి. డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేసారు. ట్రస్ట్ సభ్యులు తిప్పారెడ్డిపల్లెగ్రామస్తులు .క్రీ.శే.లుఉమ్మడి.నారాయణరెడ్డ ప్రధానోపాధ్యాయులు 11 వ వర్ధంతి సందర్భంగా భార్య ఉమ్మడి పుష్పావతి గారు, వారి కుమార్తెలు శ్రీమతీ సరళా దేవి, శ్రీమతీ రమాదేవి, శ్రీమతీ శ్రీవాణి, శ్రీమతీ శోభారాణి, సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమము చేసామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్. ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడము ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయం. ఇవాళ ఆసుపత్రి వద్ద పేదలకు, విద్యార్థులకు మొత్తం 150 మందికి అన్నదానం చేయడము ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, సదాశివ లక్ష్మీనారాయణ, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ నూతన విగ్రహ ఆవిష్కరణ

- చిన్నంపల్లి గ్రామ సర్పంచ్ శివశంకర్



పూజా కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ శివశంకర్.

**అనంతపురం రూరల్, ఆగస్ట్ 19 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మల్లయ్య కాలనీలో ప్రజలు నూతనంగా గంగమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో ఆ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక సర్పంచ్ శివ శంకర్ ను ఆహ్వానించడంతో కాలనీ ప్రజల ఆహ్వానం మేరకు ఈ విగ్రహ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి అమ్మవారికి ముక్కలు తీర్చుకొని అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కోరికలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీలోని టిడిపి స్థానిక, నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శిని కలిసిన శ్రీనివాసమూర్తి



అనిల్ కుమార్‌తో శ్రీనివాసమూర్తి

**గుడిబండ ఆగస్టు 19 ప్రభాతవార్త**

మహిళా సంఘాల పర్యవేక్షణ కోసం మండలంలో పర్యటించిన కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి అనిల్ కుమార్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ మండలంలోని మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి అనిల్ కుమార్ ను కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మీనరసప్ప, ప్రధానకార్యదర్శి శ్రీనాథ్, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, తెదేపా నాయకులు రవిశంకర్, గిరితిమ్మప్ప, నాగరాజు,చంద్రప్ప,దాసన్న,మూర్కన్నప్ప,బెట్టన్న, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడి అదృశ్యంపై కేసు నమోదు...!

**ధర్మవరం, ఆగస్టు 19(ప్రభాతవార్త)**



తన భర్త ఒకటిన్నర నెల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని ఇందిరమ్మకాలనీకి చెందిన కుంటిమద్ది రమ్య పిర్యాదు చేసినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు.

సీఐ తెలిపిన వివరాల మేరకు...ఇందిరమ్మకాలనీలో చేనేత కార్మికుడు దంపతులు మురళీ, కుంటిమద్ది రమ్యలు జీవిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో భార్య, భర్తల మధ్య మనస్పర్థలు రావడంతో తరచూ గొడవపడేవారు. మురళి పనులు జరగక అప్పులు చేశాడు. అప్పులుకట్టలేక ఇంటిలో భార్యతో గొడవపడేవాడు.. చివరికి ఒకటిన్నర క్రితం ఇంటినుండి బయటకు వెళ్లి తిరిగి వెళ్లలేదు. దీంతో రమ్య బంధువులు, తెలిసిన వాళ్ల వద్ద గాలించింది. ఆచూకి తెలియకపోవడంతో మంగళవారం టూటౌన్ పోలీసులకు పిర్యాదుచేసింది. ఆమె పిర్యాదు మేరకు అదృశ్యంకింద కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

అవసరమైన రైతులందరికీ యూరియా ఇవ్వాలని

## డిసిఎంఎస్ ఆఫీస్ ముందు రైతు సంఘం ధర్నా

- గతంలో ఇక్కడ పనిచేసిన ఏ ఓ రైతుల సమస్యలపై ఇంత నిర్లక్షయంగా వ్యవహరించిన దాఖలాలు లేవు
- రైతుల సమస్యను గాలికి వదిలేసిన ఏవో పై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి
- ఎపి రైతుసంఘం డిమాండ్



డి సి ఎం ఎస్ ఆఫీస్ వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహిస్తున్న ఏపీ రైతు సంఘం నాయకులు.

**అనంతపురం రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలంలో గత 15 సంవత్సరాలుగా వ్యవసాయ అధికారులుగా పనిచేసిన ఏ ఒక్క అధికారులు రైతులు సమస్యలు వారి దృష్టికి తీసుకోవడంతో రెండు మూడు నెలల్లో వాటి పరిష్కారానికి కృషి చేసేవారు అని , కానీ గత మూడు నెలలుగా రూరల్ మండలంలో పంట పొలాలు వేసిన రైతులందరికీ తగిన మోతాదులో యూరియా అందలేదని సంబంధిత అధికారికి తెలియజేసిన ఆయన మాత్రం నాకేమీ పట్టనట్లు నిర్లక్షయంగా వ్యవహరించి రైతులు పట్ల నిర్లక్ష్యంగా విమర్శనం జరుగుతుందని రైతు సంఘం నాయకులు, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాలు వేసిన రైతులందరికీ తగినంత యూరియా అందించాలి కోరుతూ మంగళవారం డిసిఎంఎస్ కార్యాలయం వద్ద రైతులతో కలిసి రైతు సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత రూరల్ వ్యవసాయ శాఖ అధికారి రైతులు పడుతున్న ఇబ్బందులు గాలికి వదిలేసి, వారు మాకు యూరియా కావాలని ఎన్నిసార్లు తెలియజేసిన, రైతుల సమస్యలను పట్టించుకోకుండా నగరంలోని మందులు ఎరువుల షాపుల యజమానులతో కుమ్మక్కై రైతులకు అందాల్సి న యూరియా అక్రమ మార్గంలో తరలించి సొమ్ము చేసుకోవడం జరుగుతుందని, కావున రైతులకు అందాల్సి న యూరియా సకాలంలో అందించక పోయిన ఏవో సెల్లులు తీసుకొని, రైతులకు అవసరమైన, యూరియా సకాలంలో అందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, పండ్లతోటలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిహెచ్ రాయుడు మాట్లాడుతూ జిల్లాలో గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు సాగుచేసిన పంటలకు ప్రధానంగా వేరుశనగ మొక్కజొన్న వరి కంది ఆముదం అరటి పంటలకు రైతులకు అవసరమైన యూరియా అందించడం లో ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నది, రైతులకు అవసరమైన దానికంటే తక్కువ యూరియా బస్తాలు అందించడం వల్ల రైతులు యూరియా అందుతుందో లేదో అని ఆందోళనచెందుతున్నారు అనంతపురం డిసిఎంఎస్ వద్ద గత రెండు రోజులుగా రైతులు యూరియా అందుతుందో లేదని ప్రభుత్వం రేషన్ విధానం ద్వారా ఆధార్ కార్డు కు రెండు బస్తాలే ఇవ్వడం తో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు రెండు రోజులుగా డీసీఎంఎస్ ఆఫీస్ వద్ద క్యూలైన్లో నిలబడిన రైతులకు యూరియా స్టాక్ లేదని డిసిఎంఎస్ అధికారులు చెప్పడంతో రైతులు పనులు వదులుకొని వస్తే నిల్వలు లేవని చెప్పడంతో పంటలు సకాలంలో సాగు చేస్తామో లేదో అని ఆందోళనతో రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నాకు దిగారు ప్రభుత్వం జిల్లా కలెక్టర్ గారు జిల్లాలో 3వేల 519 టన్నులు యూరియా అందుబాటులో ఉందని రైతులు ఇబ్బందులు కు గురి కావద్దనిచెబుతున్నారు కానీ డిసిఎంఎస్ అధికారులు స్టాక్ లేదని చెప్పడం రైతులను ఆందోళన గురి చేస్తున్నది, ఫర్టిలైజర్ షాపుల్లో నిలువ ఉన్న యూరియా ఉన్న అవసరం లేకున్నా పురుగు మందులు కొనాలని షరతులు పెట్టడంతో రైతులను ఇబ్బంది పెడుతున్నారు అని మండల వ్యవసాయ అధికారికి చెప్పడంతో ధర్నా చేస్తున్న రైతులు రైతు నాయకులతో మాట్లాడిన మండల అధికారి వెంకట కుమార్ అలా ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే నా దృష్టికి తీసుకురావాలని చెప్పారు అదేవిధంగా డిసిఎంఎస్ వద్ద రేపు రైతులకు అందరికీ యూరియా అందిస్తామని టోకెన్లు ఇప్పుడు ఇస్తామని చెప్పడంతో ధర్నా విరమించడం జరిగిందన్నారు. కొన్ని ఫర్టిలైజర్ షాప్ లు దగ్గరికి వెళ్లి రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులకు యూరియా ఇప్పించడం జరిగింది రైతుకు ఆధార్ కార్డుకు రెండు బస్తాలు మాత్రమే ఇచ్చే విధానం రద్దు చేసి జిల్లా వ్యాప్తంగా అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా రైతులకు అవసరమైన యూరియా అందించి అక్రమంగా నిల్వ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనిరైతులందరికీ యూరియా అందుబాటులో పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు భాగ్యలక్ష్మి ,బయన్న, నాగేశ్వర్ రెడ్డిలక్ష్మిరెడ్డినారాయణస్వామి ఆదినారాయణ జితేందర్ రెడ్డి కాజా ఖాదర్ బాషా వెంకట్ రెడ్డి వివిధ మండలాలు రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని బాబు వెంటనే రాజీనామా చేయాలి

- రుద్రంపేటలో మూడోవ రోజు కొనసాగిన బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ.



రుద్రంపేటలో బాబు షూరిటీ, మోసం గ్యారంటీ నిర్వహిస్తున్న ఎంపీటీసీ మహబూబ్ వైఎస్ఆర్సిపి నాయకులు,

**అనంతపురం రూరల్,ఆగస్ట్ 19ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నేనుగర్చిని ఆయన వెంటనే రాజీనామా చేయాలని రుద్రంపేటఎంపీటీసీమహబూబ్ బీ, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ , వైయస్సార్ సిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, అనంత అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం మూడోవ రోజు నిర్వహించి, గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బాబు చేస్తున్న మోసాల గురించి వారు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మహబూబ్ బీ, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్, వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ బాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నేటికీ కొన్ని హామీలు తూతూ మంత్రంగా కొనసాగించడం జరుగుతుందన్నారు. జరుగుతుందని, అందుకే రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన, మోసాలు దగాతోనే వచ్చి రాష్ట్ర ప్రజలను మోసగించడం జరిగేదని, ఇప్పుడు మాత్రం రాష్ట్రంలోని మహిళలను, యువతలను మరింత మోసగించి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ఇప్పటికైనా నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇటువంటి షరతులు లేకుండా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈరోజు వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు రుద్రంపే ట పంచాయతీ, చంద్రబాబు నగర్, ప్రైవేట్ ల్యాండ్ నందు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం వైఎస్ఆర్సిపి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మహబూబ్ బీ,వెంకట్రాముడు, కాజా, శిక్షావలి, షాషావలి అక్కమ్మ,, సిమ్మి, జయమ్మ, నాగమణి పాల్గొన్నారు.

